# 'సమైక్యంగా పోరాడుదాం'



**కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు**

పాడేరు పట్టణం, జూన్ 28 (న్యూస్‌టుడే): రాబోవు ఎన్నికల్లో తెదేపా విజయానికి కార్యకర్తలంతా సమైక్యంగా కృషి చేయాలని ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. వర్గ విభేధాలకు తావు లేకుండా చూసే బాధ్యత జిల్లా నాయకులేదనన్నారు. శనివారం స్ధానిక అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీచేసే పార్టీ అభ్యర్ధులను ముందుగానే ఎంపిక చేస్తామని ఆయన వెల్లడించారు. పక్కా ప్రణాళికతో గ్రామ స్ధాయిలో ప్రచారానికి అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలనే అస్త్రాలుగా సంధించాలని, విద్యావంతులైన తెలుగు యువత ఆధ్వర్యంలో చైతన్య యాత్రలు నిర్వహించాలని కోరారు. ముంచంగిపుట్టు మండలంలో బీఎస్పీకి చెందిన రెండు పంచాయతీల సర్పంచులు చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరారు.